# హాస్యం హాస్యం దూరదర్శనం

సాయంత్రం అయ్యేటప్పటికి మా కాలనీ వాళ్ళంతా రుసరుసలతో బుసబుసలతో మండిపోతున్నారు. చీకటి పడిందంటే సరదాగా మాట్లాడుకునే అవకాశం లేదు. సంధ్యా సమయంతో పాటు విసుగులు, చిరాకులు దయ్యాల్లాగా ఆవరిస్తున్నాయి. ఇంటికి సాయంత్రం వేళ మట్టం వచ్చాడంటే కసినంతా వాళ్ళమీద ప్రదర్శిస్తున్నారు.

ఇక వాటిని భరించలేక ఓ సమావేశం ఏర్పాటుచేసి, ఓ పది పేజీల లెటరు తయారుచేసి, అందులో వారిని దీవించి, ఉబ్బించి, ఆపై ఇక్కడ రాయకూడని శాపనార్థాలు పెట్టి పోస్ట్ చేశారు.

అయినా ఉపయోగం కనిపించలేదు. కోపం తారాస్థాయిని చేరుకోగా కారాలు, మిరియాలు నూరుతూ ఫోన్ చేశారు. అయినా గుణం కనిపించలేదు. మళ్ళీ కాలనీ వాళ్ళంతా మీటింగ్ పెట్టి ఓ తీర్మానం చేశారు. చిన్నా, పెద్ద, ఆడా, మగ, కలిసి వెళ్ళి నిరసన తెలియచేస్తే తప్ప తమ మనసులు శాంతించవని తీర్మానించారు. అగ్నికి గాలి తోడైనట్లు మా ప్రక్క కాలనీ వాళ్ళు కూడా తమ సహాయసహకారాలు అందిస్తామన్నారు. నిరసన ఊరేగింపు తేది ఖరారు చేసి పోలీస్ వాళ్ళ ఆమోదం పొంది, ప్రెస్‌కు కూడా తెలియచేశారు.

మా కాలనీ వాళ్ళంతా అంతగా కలత చెంది, కుతకుత ఉడికి, రుసరుసలాడింది, కాలనీ రోడ్లు బాగు చేయించమని కాదు. కుళాయిలో మురికి నీరు వచ్చి రోగాలు వస్తున్నాయని కాదు. కరెంట్ కోతవలన చెమటలు భరించలేక పోతున్నాం. దోమల్ని అదలించలేక పోతున్నామనీ కాదు. టీవిలో కార్యక్రమాలు బాగుండటం లేదని, అందుకే ఈ నిరసన కార్యక్రమం మొదలెట్టారు.

ఆ తీర్మానం జరిగిన రోజున టీవిలో ఓ ప్రకటన వెలువడింది. టీవి కార్యక్రమాల మీద ప్రేక్షకుల అభిప్రాయల సేకరణ కోసం టీవి సిబ్బంది ప్రజలలోకొస్తున్నారు. మీ మీ అభిప్రాయాలు తెలియచేయగలరు.

మా వాళ్ళంతా పళ్ళు పట పట లాడించారు కొందరు తమ కోపం ప్రదర్శించి కక్ష తీర్చుకోవాలని ఆతృత పడుతున్నారు. కొందరు ఏమేమి అడగాలో గుర్తుండవేమోనని కాగితం మీద రాసుకుంటున్నారు. వాళ్ళను ఎంత ఘోరంగా తిట్టాలో రిహార్సల్ వేసుకుంటున్నారు.

చిత్రంలో విచిత్రంగా రేపు టీవి సిబ్బంది మా కాలనీకే వస్తున్నట్లు తెలిసిపోయింది. రేపటి కోసం అప్పటి నుండే హడావిడి మొదలైంది. ఎవరికి వారు దూరదర్శన్ సిబ్బందిని ఆకర్షించి టీవిలో ఎక్కువ సేపు కనిపించటానికి సన్నాహాలు చేసుకుంటున్నారు. అనుకున్న టైమ్‌కు వాళ్ళు వచ్చారు. మా వాళ్ళ హడావుడి ఎంతని చెప్పను! మహిళా మండలి దగ్గిర సమావేశం ఏర్పాటయింది. వచ్చిన వాళ్ళకు పళ్ళు, ఫలహారాలు అందించి సకల మర్యాదలు చేశారు.

టీవి సిబ్బంది వస్తున్నారని పిల్లల్ని బడికి




పంపలేదు. మగవాళ్ళు ఆఫీసులకు వెళ్ళలేదు. పిల్లల్ని చక్కగా తయారుచేసి, ఆడవాళ్ళు పట్టు చీరలు, నగలు, మేకప్ వగైరాలతో సినిమా షూటింగ్ వలె వున్నదంటే అతిశయోక్తి కాదేమో!

కెమేరాను ఓ పాప పై ఫోకస్ చేశారు. ఒకామె ప్రశ్నించింది. "టీవిలో పిల్లల కార్యక్రమాలు ఎలా వుంటున్నాయి పాపా?"

"అసలా పిల్లల కార్యక్రమాలు ఎందుకు? మేము బడికి వెళ్ళిన తరువాత వస్తాయి.

"వాటిని చూసేకంటే తొక్కుడు బిళ్ళ ఆట ఆడుకుంటే ఎంతో బాగుంటాయి" తక్కువ సమాధానం చెప్పింది.

"ఎంత బాగాచెప్పావు తల్లీ! నీ మాత్రం తెలివి వీళ్ళకుంటే టీవి చూసి బి.పి. పెంచుకునే అవసరం మనకేమిటి?" ఆ పాప తల్లి టీవి. బృందాన్ని చూస్తూ మెటికలు విరిచింది.

"మరి వార్తలు ఎలా వున్నాయి?" అడిగిందొకాయన్ని.

"అవి వార్తలా? పేపరు నుండి తల పైకెత్తరు. మేము పేపరు చదువుకోలేమా? ఒకరు చదువుతుంటే మరొకర్ని చూపిస్తూ, సంతోషకర వార్తలు ఏడుస్తూ చావు వార్తలు నవ్వుతూ చదవడం మీకే చెల్లింది" బుస్సుమన్నాడాయన.

## మహర్షి

"సరిసరి మీ అభిప్రాయం బాగున్నది. మరి మేము ప్రసారం చేసే సీరియల్స్ ఎలా వుంటున్నాయ్?" మరొక మహిళను అడిగింది.

"మీ జిమ్మడా! పావుగంట ప్రకటనలు చూపించి, పది నిముషాలు సీరియల్ చూపిస్తారా? ఆ

కొంచెం సీరియల్ కూడా వేయకుండా మొత్తం ప్రకటనలే వేస్తే ఇంకా లాభాలు వస్తాయి కదా! మేము వేలకు వేలు తగలేసి టీవీలు కొనుక్కుంటాం. మీరు చెత్త, పరమ దరిద్రపుగొట్టు ప్రోగ్రాంలు వేసి మా సహనాన్ని పరీక్షిస్తున్నారు'' పళ్ళు పట పట కొరికింది ఆ భారీ శాల్తీ.

''వాలా సంతోషం. మీరు మరీ అంతగా పళ్ళు కొరక్కండి. రైపు నమలటానికి ఏమీ మిగలవు'' అన్నది ఆమె.

ఎవరికి వారు తమ ప్రతాపం చూపించటానికి తహతహలాడుతున్నారు.

''మరి మేము ప్రసారం చేసే సినిమాలెలా వుంటున్నాయి'' కెమేరాపనివేస్తున్నది.

''ఏడ్చినట్లున్నాయి. నా చిన్నతనంలో వీధి నాటకాలు చాల బాగుండేవి. ఎందుకు తల్లీ వారానికొక తలనొప్పి. ఆ బాధతో తెల్లవార్లు నిద్రలేక బాధపడుతున్నాం. అసలు సినిమాలు ప్రసారం చేయకుంటే బాగుంటుందేమో!'' ఓ సలహా ఇచ్చిందామె.

''చిత్రలహరి ఎలా వుంటున్నది?'' ఓ స్టూడెంట్ ని ప్రశ్నించింది.

''సిగ్గులేకుండా ఎలా వుంటుంది అని అడుగుతున్నారా? ఆ దిక్కుమాలిన ఆ నాలుగు డొక్కు పాటల కోసం పావుగంట ప్రకటల్ని భరించాలా మేము. మా యువతను మీ ప్రోగ్రాంలతో నిర్వీర్యం చేస్తున్నారు'' కోపంతో ఊగిపోయాడు అతను.

''టోటల్ గా మా టీవి మీద మీ అభిప్రాయం ఏమిటి?''

''మన దేశం టీవి ఛానల్ ని బంద్ చేసి అదేదో టీవి అట. అదేమిటమ్మా... ఆ స్టార్ టీవి. అందులో సెన్సార్ లేని సినిమాలు చూపిస్తున్నారట. అవి చూస్తే కనీసం ఫలితమైనా దక్కుతుంది. ప్చ్...'' విచారాన్ని వ్యక్తపరిచింది వయసులో వున్న వితంతువు.

మా కాలనీ వాళ్ళ బెదిరింపులకు అదిరింపులకు భయపడి పారిపోయారు టీవి సిబ్బంది.

ఆ రోజు నుండి ప్రతివాళ్ళు చచ్చినట్లు, ఇష్టం లేకపోయినా విసుగు అనిపించినా, కష్టం కలిగినా, వీలుపడకపోయినా, తప్పదన్నట్లు, తమ ముఖాన్ని చూసుకోవటానికి టీవిని చూస్తున్నారు.

ఈ రోజే ప్రేక్షకుల స్పందనా కార్యక్రమం ప్రసారం కాబోతున్నదని విని మా కాలనీ వాళ్ళంతా ఆనందంతో ఉక్కిరిబిక్కిరి అయ్యారు. తాము ధరించిన బట్టలు, నగలు, మేకప్ ఎలా పడతాయో ముందుగా చర్చించుకోవడంలో మునిగిపోయారు.

ప్రేక్షకుల స్పందనా కార్యక్రమం మొదలైనది. మా కాలనీ వాళ్ళంతా తమనితామే చూసుకునే టెన్షన్ లో వున్నారు.

అదృష్టంలో దురదృష్టం ఏమిటంటే కార్యక్రమాన్ని ఓ అప్పడాల కర్రల కంపెనీ స్పాన్సర్ చేసింది. అందరూ బావురుమన్నారు. తమ ముఖాలు చూసుకోవచ్చులే అనుకుని తేరుకుని ఆత్రుతగా కళ్ళు మూతపడకుండా టీవినే చూస్తున్నారు.

ప్రేక్షకులు ఎవరెవరో తమ అభిప్రాయలు చెబుతున్నారు. తమ అభిప్రాయాలు ఏం చెబుతున్నారో గ్రహించక తమ వంతు ఎప్పుడు ఎప్పుడా అని ఎదురుచూస్తున్నారు మా వాళ్ళంతా.

మా కాలనీ వాళ్ళంతా ఆత్రుతతో నోరు తెరచి ఎదురు చూసినంత సేపు లేదు కార్యక్రమం. అంతవరకు వారి అభిప్రాయాలు చెప్పిన వారంతా ''టీవి కార్యక్రమాలు చాల బాగుంటున్నాయి. అద్భుతం, అత్యద్భుతం, మహాద్భుతం'' అని వేయినోళ్ళ కొనియాడారు. కానీ, మీ కార్యక్రమాలు అస్సలు బాగుండటం లేదు అని చెప్పిన మా కాలనీ వాళ్ళు కనిపించకపోయేటప్పటికి అందరూ గొల్లుమన్నారు. తమ విమర్శలు స్వీకరించలేదని టీవి సిబ్బందిని దుమ్మెత్తిపోశారు.

తాము అంతసేపు కష్టపడి కట్టుకున్న చీరలు, అరువుతెచ్చుకున్న నగలు కనీసం మొహమైనా చూపించనందుకు శాపనార్థాలు పెట్టారు. అవన్నీ వాటిని ఆ సిబ్బంది వినలేదు కాబట్టి బతికిపోయారు పాపం.

''ప్రేక్షకుల స్పందనా కార్యక్రమాన్ని మీకు అందించిన వారు ఫలానా అప్పడాల కంపెనీ. తలనొప్పిగా వుందా? అయితే మా అప్పడాల కర్రతో నెత్తిన బాదుకోండి. తక్షణం నొప్పి మటుమాయం. టట్టర్ టోయ్

(ఇది దూరదర్శన్ వారిని కించపరచటానికి వ్రాసినది కాదు. కొంచెం ఆలోచించండి. ఇందులో ఎంతనిజం వుందో మీకే అర్థం అవుతుంది. — రచయిత.)


## సిద్ధ రక్ష రేకు

మీరు బాధల్లో వున్నారా? ఎందుకు? మా ఆశ్రమం నుండి ఒక రక్షరేకును తీసుకోండి. మీ పేరు మీద శుభసమయంలో తయారుచేయబడుతుందీ రక్షరేకు. ఈ రక్షరేకు ధరించినవో మీకు ఉద్యోగం లభిస్తుంది. పరీక్షల్లో ఉత్తీర్ణులు కాగలరు. కోర్టు కేసుల్లో విజయం, వ్యాపారంలో లాభం, లాటరీలో విజయం, పిల్లలు లేని వారికి సంతానం, ప్రేమించిన వారికి చేరువ కావడం, జరుగుతాయి. మీరు చేసే అన్ని పనుల్లోమా విజయం సిద్ధిస్తుంది. ఒకసారి చూడండి.

సాధారణ రక్షరేకు— 51 రూ. ప్రత్యేక శక్తిగల రక్షరేకు— 101 రూ. మరింత ప్రత్యేకత గల రక్షరేకు— 151 రూ.

15 రోజుల్లోగా ఆర్డర్ పంపేవారికి వెండి రింగు ఉచితం.

AMBICA ASHRAM (M 92) P.O. LAL BIGHA (GAYA)

### తెల్లమచ్చలు

తెల్లమచ్చలు 30 గంటల్లో మాయమయిపోతాయి. చర్మం రంగులోకి వచ్చేస్తాయి. మొదటి 7 రోజులకు మందు ఉచితం.

VAIDYAM. K. MATHUR (MKW 92 M)
P.O. KATRI SARAI GAYA

### తెల్ల వెంట్రుకలు

వెంట్రుకలు తెల్లబడడం ఆయుర్వేద వైద్యం ద్వారా నివారించవచ్చు. తెల్లబడిన వెంట్రుకలు నల్లబడతాయి. జుట్టు రాలిపోవడం నివారించబడుతుంది. వెంటనే ఉత్తరం రాయండి. ఒక ఫియాల్ 25 రూ. 3 ఫియాల్స్ 70 రూ.

VAIDYAM. K. MATHUR P.O. KATRI SARAI GAYA